



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 239

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

బుధవారం 31 జనవరి 2024


## సీఎం రేవంత్ రెడ్డితో ఎంపీ ఆర్.కృష్ణయ్య భేటీ



**తెలంగాణ, కలంకౌంటర్ :** సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కలిశారు. ఈ నేపథ్యంలో సీఎంతో ఆయన భేటీ అయ్యారు. బీసీల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీఎంను కోరినట్లు తెలుస్తోంది. కాగా, ఇటీవలే మంత్రివర్గ విస్తరణలో ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు 5 మంత్రి పదవులు బీసీలకు ఇవ్వాలని ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.

## జాతిపిత కు నివాళులర్పించిన సిఎం జగన్



**తాడేపల్లి,కలంకౌంటర్ :** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన సీఎం వైఎస్ జగన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరిశ్రమలు, ఐటీ శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైఎస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయి రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ. సుబ్బారెడ్డి.

## జనసేనతో పొత్తు.. సీట్ల సర్దుబాటుపై దృష్టి సారించిన చంద్రబాబు!



**అమరావతి,కలంకౌంటర్ :** ఎన్నికల సన్నద్ధతను మరింత వేగవంతం చేసేందుకు టీడీపీ- జనసేన పార్టీల అధినేతలు సిద్ధమయ్యారు. పొత్తు నేపథ్యంలో ఫిబ్రవరిలో సీట్ల సర్దుబాటుపై ఇరుపార్టీలు ఉమ్మడి ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటికే పలుమార్లు చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమావేశమై చర్చించారు. అతి త్వరలోనే వారిద్దరూ మరోసారి భేటీ కానున్నట్లు సమాచారం. రానున్న 2-3 రోజులు సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల ఖరారు మీదే చంద్రబాబు ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు తెలిసింది. సీట్ల సర్దుబాటు కసరత్తు కోసం 'రా.. కదలి రా' సభలకు ఆయన తాత్కాలిక విరామం ప్రకటించారు. ఇప్పటికే 17 పార్లమెంట్ స్థానాల్లో ఈ సభలు పూర్తి కాగా వచ్చే నెల 4 నుంచి మిగిలిన చోట్ల నిర్వహించనున్నారు. సీట్ల సర్దుబాటుతో పాటు ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పనపైనా చంద్రబాబు, పవన్ తుది కసరత్తు చేయనున్నారు.

## బెజవాడలో ఫ్లెక్సీ వార్...

- ఏపీలో గరం గరం గ నడుస్తున్న రాజకీయ పరిణామాలు...
- "సిద్ధం" అన్న వైసీపీ.. "మేము సిద్ధమే" అంటున్న జనసేన...




**విజయవాడ, కలంకౌంటర్ :** బెజవాడలో ఫ్లెక్సీ వార్ మొదలైంది. వైసీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 'సిద్ధం' పేరుతో పోస్టర్లు ఏర్పాటు చేస్తోంది. అయితే విజయవాడలో దానికి కౌంటర్గా జనసేన అభిమానులు 'మేము సిద్ధమే' అనే బ్యానర్లు ఏర్పాటు చేశారు. అందులో పవన్ కళ్యాణ్ పాటు వంగవీటి రంగ ఫొటోలను ప్రింట్ చేశారు.

## ఫిబ్రవరి మొదటి వారంలో సీట్ల సర్దుబాటు ప్రకటన?

- ఉమ్మడి ప్రచారానికి సిద్ధమవుతున్న పవన్, చంద్రబాబు



**అమరావతి,కలంకౌంటర్ :** ఏపీలో టీడీపీ, జనసేన మధ్య సీట్ల సర్దుబాటు త్వరలో ఫైనల్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే రెండు పార్టీల మధ్య పలుమార్లు చర్చలు జరిగాయి. చంద్రబాబు, పవన్ కూడా రెండు సార్లు సమావేశం అయ్యారు. ఎవరు ఎన్ని సీట్లలో పోటీ చేయాలి. ఏ ఏ సీట్లలో పోటీ చేయాలన్న అంశంపై ఇప్పటికే ప్రాథమికంగా వారు ఓ అవగాహనకు వచ్చినట్లగా తెలుస్తోంది. ఫిబ్రవరిలోనే ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉన్నందున మొదటి వారంలో సీట్ల సర్దుబాటు ప్రకటన చేస్తే తర్వాత అసంతృప్తుల్ని బుజ్జగించవచ్చని అనుకుంటున్నారు. ఎన్నికల సమయానికి కూటమి స్మూత్ గా పోలింగ్ కు వెళ్లేలా ఏర్పాట్లు చేసుకోవాలని అనుకుంటున్నారు.

**ఇటీవల పవన్ సీట్ల ప్రకటనతో గందరగోళం..** పవన్ కల్యాణ్ ఇటీవల రెండు సీట్లు తమ పార్టీ తరపునపోటీ చేస్తున్నామని ప్రకటించారు. అందులో ఒకటి రాజోలు, రెండోది రాజానగరం. అంతకు ముందు చంద్రబాబునాయుడు ప్రచార సభల్లో మండపేట, అరకులనుంచి అభ్యర్థుల్ని ప్రకటించారు. ఇది జనసేన పార్టీలో భిన్నాభిప్రాయాలకు కారణం అయింది. పొత్తులో ఉండి ఇలా ఏకపక్షంగా సీట్లు కేటాయించుకుని అభ్యర్థుల్ని ప్రకటించుకోవడం ఏమిటని పార్టీ క్యాడర్ అసంతృప్తి వ్యక్తం చేయడంతో పవన్ సర్ది చెప్పారు. తాను కూడా రెండు సీట్లకు అభ్యర్థుల్ని ప్రకటించారు. తర్వాత నాగేంద్ర బాబు చర్య, ప్రతి చర్య అంటూ పోస్టింగ్ పెట్టడం కూడా వివాదాస్పదమయింది. చివరికి అవి పెరగకుండా చూసుకోవాలని రెండు పార్టీల నేతలు ఓ అభిప్రాయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది.

**ఇప్పటికే సీట్ల సర్దబాటుపై ఓ అంచనా..** నిజానికి టీడీపీ, జనసేన ఎవరెవరు ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలన్న అంశంపై ఇప్పటికే ఓ అవగాహనకు వచ్చాయని.. అంతర్గతంగా ఏ ఏ సీట్లు అన్నది కూడా ఖరారు చేసుకున్నారని అంటున్నారు. అభ్యర్థుల అంశంపైనా ఓ అంచనాకు వచ్చారని చెబుతున్నారు. అయితే బీజేపీతో జనసేన పార్టీ చర్చలు జరుపుతోంది. తాము, జనసేన పార్టీ పొత్తులో ఉన్నామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇలాంటి సమయంలో అధికారికంగా పొత్తుల ప్రకటన చేయడంలో ఆలస్యం అవుతుంది. పవన్ కల్యాణ్ ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని.. ప్రచారం జరుగుతోంది. వెళ్లినా వెల్లకపోయినా.. ఫిబ్రవరి మొదటి వారంలో పొత్తుల ప్రకటన, సీట్ల సర్దుబాటు అంశాలపై రెండు పార్టీలు ఓ ప్రకటనచేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. చంద్రబాబు, పవన్ మరోసారి సీట్ల అంశంపై చర్చించేందుకు భేటీ కానున్నారు.

**ఉమ్మడి ప్రచారానికి సిద్ధం..** రెండు పార్టీల అధినేతలు ఉమ్మడి ప్రచారానికి సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. వచ్చే నెల 4 నుంచి మిగిలిపోయిన పార్లమెంట్ నియోజకవర్గాల్లో రా కదలిరా సభలు పెట్టనున్నారు. ఫిబ్రవరి 4న అనకాపల్లి నుంచి పవన్ కల్యాణ్ పర్యటనలు ప్రారంభించే అవకాశం ఉంది. ఉమ్మడిగా రాష్ట్ర స్థాయి సభల్ని నిర్వహించాలని పవన్, చంద్రబాబు భావిస్తున్నారు. వీటిపైన ఫిబ్రవరి మొదటి వారంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## బాపట్ల జిల్లాలో భువనేశ్వరి 'నిజం గెలవాలి' యాత్ర

**బాపట్ల,కలంకౌంటర్ :** నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' యాత్ర మంగళవారం బాపట్ల జిల్లాలో కొనసాగింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుతో మనోవేదనకు గురై మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. తొలుత కొల్లూరు మండలం చిలుమూరులో రామ లింగేశ్వరస్వామి, వేణుగోపాల స్వామి ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భట్టిప్రోలు మీదుగా చెరుకుపల్లి మండలం చేరుకుని వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల ఆర్థిక సాయం అందించారు.

## సిఎం క్యాంపు కార్యాలయంలో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపిబి) బృందం







**అమరావతి,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన క్యాంపు కార్యాలయంలో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ) బృందం సమావేశమైంది. ఉప ముఖ్యమంత్రి (పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) బూడి ముత్యాలనాయుడు, ఆర్థిక, ప్రణాళిక, శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, విద్యుత్, అటవీ, పర్యావరణ, భూగర్భగనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పరిశ్రమలు, ఐటీ, పెట్టుబడులశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కె విజయానంద్, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, పర్యాటకశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, జీఏడీ స్పెషల్ సీఎస్ కె ప్రవీణ్ కుమార్, పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, పరిశ్రమలు, వాణిజ్యశాఖ ముఖ్యకార్యదర్శి (హేండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్) కె సునీత, రవాణాశాఖ కార్యదర్శి ప్రద్యుమ్న, పరిశ్రమలశాఖ కమిషనర్ సీహెచ్ రాజేశ్వర్ రెడ్డి, ఎన్ఆర్ఈడీసీఏపీ వీసీ అండ్ ఎండీ ఎస్ రమణారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## సోనియాగాంధీ, చంద్రబాబుపై విజయసాయిరెడ్డి విమర్శలు

- ఏపీకి సోనియా తీరని అన్యాయం చేశారన్న విజయసాయి
- దళితులను చంద్రబాబు ఓటు బ్యాంకుగా చూశారని విమర్శ
- ఆర్థిక అసమానతలు తొలగిపోవాలంటే జగన్ మరోసారి సీఎం కావాలి



**గుంటూరు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ కు కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీ చేసిన ద్రోహానికి ఆమెను రాష్ట్ర ప్రజలెవరూ క్షమించరని వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆమె చేసిన ద్రోహాన్ని తరతరాలు గుర్తు పెట్టుకుంటారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రలో కలిసిపోయిందని అన్నారు. సీఎం జగన్ తోనే సామాజిక న్యాయం సాధ్యమని చెప్పారు. వెనుకబడిన వర్గాలను చంద్రబాబు ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. దళితులను కేవలం ఓటు బ్యాంకుగానే చూశారని అన్నారు. రానున్న ఎన్నికలు ధనికులకు, పేదవారికి మధ్య జరిగే రెఫరెండమని విజయసాయి చెప్పారు. ఎన్నికల యుద్ధంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు ప్రతి పేదవాడు జగన్ పక్కన నిలబడి ఆయనను గెలిపిస్తారని విజయసాయి అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తొలగిపోవాలంటే జగన్ మరో సారి సీఎం కావాలని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో చిలకలూరిపేట నుంచి మల్లెల రాజేశ్ నాయుడు పోటీ చేస్తారని, ఆయనను గెలిపించాలని ప్రజలను కోరారు.



# మహాత్మా గాంధీ కి నివాళి



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** నీతి నియమాలు లేని రాజకీయాలు మహాపాపమని మహాత్మా గాంధీ చెప్పిన మాటనీ పెడచెవిన పెట్టడం వలన దేశ రాజకీయాలకు అరిష్టం చుట్టుకుందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ స్థానిక గాంధీ చిత్రంలో జరిగిన గాంధీ వర్ధంతి సభలో అన్నారు. జనం కోసం కాక ధనం కోసం మాత్రమే రాజకీయ పక్షాలు ఆలోచించడం సరికాదని ఆయన అన్నారు‌మాన్యుడు ఎన్నికల్లో నిలబడే పరిస్థితి లేదు డబ్బు ఉంటే చాలు ఎన్ని జబ్బులున్న పరవాలేదునే దుస్థితి నెలకొనడం మంచిది కాదని వ్యక్తం చేశారు. అక్రమార్జనలు చేసిన వారికి అడ్డాగా రాజకీయాలు మారాయని డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రోద్యమ సమయంలో గాంధీజీ సామాజిక చైతన్యం తీసుకురాబడ్డ కుల, మత రహితంగా ధనిక, పేద తారతమ్యం లేకుండా దేశ ప్రజలందరూ ఏకమై స్వరాజ్యాన్ని సాధించుకున్నారని నాడు దేశంలో ఆ పరిస్థితి లేదని బుద్ధ ప్రసాద్ అన్నారు. ప్రజలు కూడా తమ జీవితాల గురించి, తమ భవిష్యత్తు గురించి ప్రశ్నించే తత్వాన్ని కోల్పోవడం తమలో ఉన్న బలహీనతలను వాడుకుని పబ్బం గడుపుకుని ఎన్నికల రాజకీయాలకు తలవొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధమైన దేశాన్ని గాంధీజీ ఆశించలేదని గాడ్సే మహాత్ముని భౌతికంగా హత మారిస్తే గాంధీ సిద్ధాంతాలను మనం రోజు చంపుతున్నామని అహింసా స్థానంలో హింస, సత్యం స్థానంలో అసత్యం పెచ్చు పెరిగిపోయాయని అన్నారు.

# జిల్లా పరిషత్ స్కూల్ లో



**మోపిదేవి,కలంకౌంటర్ :** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మోపిదేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయంతి, మరియు గ్రామస్తులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు...

# జనసేన కార్యాలయం లో జాతిపిత వర్ధంతి




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** జనసేన పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించిన జనసేన పార్టీ నాయకులు జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ 76 వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కార్పొరేటర్ నాగఛాయాదేవి జనసేన నాయకులు గడ్డంరాజు,వంపుగడవల చౌదరి, మహమ్మద్ సమీర్, లంకేశ్రీనివాస్, ఉడుముల బుజ్జి,ఉచచంటి, శాయన శివ, పినిశెట్టివేణు,కర్రిమహేశ్, సత్తిబాబు, సుదర్శన్ , మోకా రవి, మంత్రిప్పృద్వి, రాంబాబు,సుదర్శన్,గంపలకృష్ణ,తోట భాస్కర్,వడ్డీ చిరంజీవి, పినిశెట్టి వేణు, కొక్కు లక్ష్మణ్,కొండేటిహర్ష,నూకల సాయిగణేష్, రామ్ జ్యోతి పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లాలో భువనేశ్వరి 'నిజం గెలవాలి' యాత్ర





**బాపట్ల,కలంకౌంటర్ :** నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' యాత్ర మంగళవారం బాపట్ల జిల్లాలో కొనసాగింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుతో మనోవేదనకు గురై మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. తొలుత కొల్లూరు మండలం చిలుమూరులో రామ లింగేశ్వరస్వామి, వేణుగోపాల స్వామి ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భట్టిప్రోలు మీదుగా చెరుకుపల్లి మండలం చేరుకుని వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల ఆర్థిక సాయం అందించారు. స్థానికంగా ఉన్న మహిళలతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకి ఘన నివాళులు



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బిశెట్టి శివ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా కందుకూరు సబ్ కలెక్టర్ వారి కార్యాలయం ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్యులందరూ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ బ్రిటిష్ పరిపాలన నుండి సత్యాగ్రహం అనే ఆయుధం ద్వారా దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. ఆయన చూపించిన నిస్వార్థ సేవ బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బిశెట్టి శివ, ప్రధాన కార్యదర్శి కోట నరసింహం, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ మోదడుగు వెంకటేశ్వర్లు,ఆర్యవైశ్య నాయకులు మోదడుగు నరసింహం,తుమ్మపూడి సుబ్బయ్య,కీర్తి సెల్ శ్రీను, యాదాల శ్రీనివాసులు, కొత్తూరు సుధాకర్ రావు, సెల్ వరల్డ్ రవి,రవ్వా శ్రీను,ఇన్నమూరి శ్రీను, గుర్రం అల్లూరయ్య, తాళ్లూరి వెంకన్న, మురారిశెట్టి సుధీర్, మురారి శెట్టి బాలాజీ, శ్రీను, న్యూస్ రిపోర్టర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత కు నివాళి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక బైపాస్ రోడ్ వాసవి భవన్ లో జాతిపిత కు నివాళి అర్పించిన జయవరపు ప్రసాద్.

# రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి..



**బాపట్ల, కలంకౌంటర్ :** 35 వ జాతీయ రహదారి భద్రత మాసఉత్సవాలలో భాగంగా బాపట్ల రవాణా శాఖ కార్యాలయంలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా రహదారి ప్రమాదాలు జరగడానికి కారణాలు మరియు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి వివరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్. సీట్ బెల్ట్ ధరించి ప్రయాణం చేయాలని మితి మీరిన వేగం ప్రమాదకరమని మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలు గురి కావద్దని ఆటోలలో పరిమితి మించి పాసింజర్లు ఎక్కించుకుంటాం ప్రమాదకరమని అధిక లోడు తగ్గించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రహదారి భద్రత కు సంబంధించిన వైద్యులు నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు మానవత్వంతో స్పందించి ప్రతి ఒక్కరూ 108 కి ఫోన్ చేసి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని అలాగే ప్రమాదం జరిగిన తర్వాత ప్రథమ చికిత్స ఏ విధంగా చేయాలో ఆయన ప్రయోగాత్మకంగా వివరించారు ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కార్యనిర్వహణ అధికారులు ఉష. రాజశేఖర్ బాబు.ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ స్కూల్ శిక్షణ అధికారి శ్రీనివాసరావు. మరియు కార్యాలయం సిబ్బంది.ఆటో డ్రైవర్లు. విద్యార్థులు. వాహన చోదకులు పాల్గొన్నారు...



# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత కు నివాళి

-మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :

# కందుకూరు వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు



**కందుకూరు,కలంకౌంటర్ :** పట్టణంలోని వాసవి క్లబ్ లెజెండ్స్ వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వాసవి క్లబ్ లెజెండ్ ప్రెసిడెంట్ రవ్వా శ్రీనివాసులు సహకారంతో కందుకూరు ఊరి బయట ఉన్న పేద పిల్లలకు నూతన వస్త్రములు బహుకరించారు. ఈ సందర్భంగా ఆలిండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ వాసవి క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం మంచి కార్యక్రమం అని అన్నారు. ప్రమాణస్వీకారాల పేరుతో డబ్బులు వృధా చేయకుండా ఆ డబ్బులతో పేదవారికి సేవ చేయడం చాలా మంచి ఆలోచన అనే అన్నారు. మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజానికి నిస్వార్ధంగా సేవ చేయాలని కేశవరావు అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ సేవా హృదయ రవ్వా శ్రీనివాసులు(ఎల్ ఐ సి ఏజెంట్), సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొత్తూరి నటరాజకుమారి, సెక్రటరీ నారాయణ సుకన్య, ట్రెజరరీ పేరూరి లలిత,ఆర్.సి. గుర్రం మంజుల కుమారి, జెడ్. సి. కోట వెంకటేశ్వర్లు మరియు గుర్రం అల్లూరయ్య ,కోట వెంకట నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉపాధ్యక్షుడు గా వేముల కృష్ణ



**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గా వేముల కృష్ణ నియమితులయ్యారు. సేవా కార్యక్రమాల్లో ముందుంటూ స్నేహశీలి గా గుర్తింపు పొందారు. నగరంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, యువజన సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన జనసైనికులు..



**బాపట్ల, కలంకౌంటర్ :** మంగళవారం మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా, బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివనారాయణ ఆదేశాల మేరకు బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ కి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ మాట్లాడుతూ..ప్రపంచ దేశాలు ఎన్నో స్వాతంత్రం కోసం, స్వేచ్ఛ కోసం, స్వరాజ్యం కోసం ఎన్నో విప్లవాలు చేశాయి. కానీ, హింస లేకుండా ఏ దేశానికి స్వరాజ్యం దక్కలేదన్నది నగ్న సత్యం. మహాత్ముడైన గాంధీజీ తన స్వరాజ్య పోరాటంలో అహింస, శాంతి ప్రయత్నాల ద్వారా భారతదేశానికి స్వరాజ్యాన్ని సాధించడం జరిగింది అని అన్నారు. బాపట్ల పట్టణంలోని భావనారాయణ స్వామి గుడి ఎదురుగా ఉన్న గాంధీజీ విగ్రహం ఎన్నో సంవత్సరాలుగా ఒక ల్యాండ్ మార్క్ గా ఉన్నటువంటి గాంధీ విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే కోన రఘుపతి తొలగించడం సరియైన చర్య కాదని, ఇలా తొలగించడం వల్ల బాపట్ల ప్రజల యొక్క మనోభావాలను, గాంధీ గౌరవాన్ని అవమాన పరిచినట్లేనని వారు అన్నారు. విగ్రహాలను తొలగించే ముందు ఆ విగ్రహాలు పెట్టిన చరిత్ర కూడా ఎమ్మెల్యే తెలుసుకోవాలని అన్నారు. స్వరాజ్యం సాధించే ప్రయత్నంలో భాగంగా, మహాత్మా గాంధీజీ పల్లెలు, పట్టణాలు సందర్శించి, ప్రజలను చైతన్యవంతులను చేయడం జరిగింది. ఆ ప్రయత్నంలో భాగంగా వారు భావపురి పట్టణానికి రావడం జరిగింది. భావపురి పట్టణం వచ్చిన సందర్భంగా, మహాత్మా గాంధీజీ భావనారాయణ స్వామి గుడి దగ్గర నుండి తాలూకా ఆఫీస్ వరకు వారు ఆ మార్గంలో నడిచి వెళ్లడం జరిగింది. గాంధీజీ నడిచి వెళ్లినటువంటి ఆ మార్గాన్ని ఎంజీ రోడ్డు గా, మహాత్మా గాంధీ రోడ్డు అని ఆనాటి భావపురి, నేటి బాపట్ల ప్రజలు పిలుచుకుంటూ ఉన్నారు. గాంధీజీ గౌరవార్థం భావనారాయణ స్వామి వారి గుడి ముందు గాంధీజీ విగ్రహాన్ని కూడా ఎన్నో సంవత్సరాలకు పూర్వం ప్రతిష్ఠించడం జరిగింది. ఆ విగ్రహాన్ని అక్కడ తొలగించి, వేరే ప్రదేశంలో పెట్టడం అనాలోచితమైన చర్య అని, ఈ సందర్భంగా వారి చర్యను ఖండిస్తూ, ఎక్కడైతే గాంధీజీ విగ్రహం ఉన్నదో అక్కడే దానిని పునః ప్రతిష్ట చేయాలని జనసేన పార్టీ నుంచి బాపట్ల నియోజవర్గ అధికార ప్రతినిధి మురళీకృష్ణ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆరమళ్ళ సుజిత్, ఊస ప్రసాద్ రావు, ఇమ్మడిశెట్టి సురేష్, నామన శ్యామ్, షేక్ కరిముల్లా, షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ విద్యాలయం లో జాతిపిత కు నివాళి

-మచిలీపట్నం కల్చరల్, కలంకౌంటర్ :

# శ్రీ వివేకా డిగ్రీ కాలేజీలో సెకండ్ ఇయర్ ఎన్సిసి వీడ్కోలు సభ



**కందుకూరు,కలంకౌంటర్ :** శ్రీ వివేకా డిగ్రీ కాలేజీలో సెకండ్ ఇయర్ ఎన్సిసి క్యాడేట్స్ వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ భాస్కర్ రావు పాల్గొన్నారు ఈ కార్యక్రములో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ ఎన్సిసి ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు ప్రతి ఎన్సిసి క్యాడెట్ బి అండ్ సి సర్టిఫికెట్ తో అనేక ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు డైరెక్టర్ బాల భాస్కర రావు గారు మరియు నరేంద్రబాబు గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన మరియు శారీరక, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే ఎన్సిసి శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అబ్బురి వెంకటేశ్వర్లు గారు మరియు కళాశాల ఎన్సిసి ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి గారు అకాడమిక్ ప్రిన్సిపాల్ డి . శ్రీనివాసులు అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## వాసవి క్లబ్ కడప ఆధ్వర్యంలో ఘనంగా నివాళి



**కడప,కలంకౌంటర్ :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి కే ఎస్ పి ఎస్ కడప క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఐటీ సర్కిల్ లో గాంధీజీ విగ్రహా నికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు పెట్టేటి శ్రీనివాసులు , నూతన అధ్యక్షులు గుడుగుంట్ల లక్ష్మయ్య, రీజనల్ సెక్రెటరీ లేపురి మహేష్ జోన్ చైర్మన్ కాంబోజి గంగ శివ సాయి తేజ, నూతన సెక్రెటరీ దరిశా శ్రీనివాసులు నూతన క్లబ్ కోశాధికారి మేడిశెట్టి నారాయణ క్లబ్ సభ్యులు, నారాయణ సురేష్, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ, పొలిటికల్ వైస్ చైర్మన్ పడు చూరి వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ బుధవరపు కృష్ణమూర్తి , పలకల సుబ్బారావు , తిరుమల రెడ్డి శేఖర్, సభ్యులు పాల్గొన్నారు

## వేము కోటేశ్వరావు కు సన్మానం..



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా పర్మినెంట్ లోక్ అదాలత్ కు సభ్యుడిగా నియామకమైన న్యాయవాది వేమ కోటేశ్వరరావును మంగళవారం మచిలీపట్నంలో పలువురుసన్మానించారు. ఎల్ఐసి లో డెవలప్మెంట్ ఆఫీసర్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన తర్వాత న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న వేమ కోటేశ్వరరావును కృష్ణా జిల్లా పర్మనెంట్ లోక్ అదాలత్ సభ్యులుగా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లీగల్ మరియు లెజిస్లేటివ్ అఫైర్స్ అండ్ జస్టిస్ సెక్రెటరీ జి .సత్య ప్రభాకర్ రావు ఆదేశాలు జారీ చేశారు. గతంలో మచిలీపట్నం సివికం సంస్థ అధ్యక్షునిగా పలు సేవలందించిన వేమ కోటేశ్వరరావు జిల్లా స్థాయి గల పర్మినెంట్ లోకదాలతో సభ్యునిగా నియమించబడటం అభినందనియాయమని వక్తలుఅన్నారు. వేము కోటేశ్వరావును మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ వినియోగదారుల మండలి అధ్యక్షులు సైకం భాస్కరరావు,ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ పర్వతనేని మోహన్ రావు,న్యాయ-వాది వాలిశెట్టి ప్రసాద్, కృష్ణవేణి ఐటిఐ కరస్పాండెంట్ కొత్తకొండ రమేష్,హిందూ ప్రెస్ ప్రసాద్ తదితరులు అభినందించారు. తన పదవీకాలంలో కక్షిదారులుకి న్యాయం చేయడానికి కృషి చేస్తానని వేము కోటేశ్వరరావుతెలియజేశారు

## టిడిపి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు మోదడుగు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్య నిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, వడ్డెళ్ళ రవిచంద్ర, కొత్తూరి వెంకట సుధాకర్,పబ్బిశెట్టి రాజా, కోటా కిషోర్, షేక్ సలాం, కల్లూరి వెంకటేశ్వర్లు, గుమ్మ శివ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పీవీర్ జన్మదిన వేడుకలు



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు, శ్రీ అంకమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ పిడికిటీ వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు 24వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మదిర మధు ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. 24వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు పివిఆర్ ని ఘనంగా సన్మానించి, కేకుకోసి పుష్పగుచ్చం అందజేసి చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పిస్తున్న బాపట్ల మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, సిబ్బంది..

–బాపట్ల, కలంకౌంటర్ :

## ఫిబ్రవరి 5 నుంచి ఏపీ బడ్జెట్ సమావేశాలు

● మూడు నుంచి ఐదు రోజుల పాటు సమావేశాలు జరిగే అవకాశం

● ప్రస్తుతం ప్రవేశ పెట్టేది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ మాత్రమే




**వెలగపూడి,కలంకౌంటర్ :** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 5వ తేదీ నుంచి జరగనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మూడు నుంచి ఐదు రోజుల పాటు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ ఏడాది ఏప్రిల్ లో ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను మాత్రమే ప్రవేశ పెట్టనున్నారు. ఎన్నికలు పూర్తయ్యాక కొత్త ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం జరుగుతుంది. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను ఎన్నికలు జరిగే సంవత్సరంలో ప్రవేశపెడతారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వ ఖర్చుల కోసం అవసరమైన నిధులను కాన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి తీసుకుంటారు. దీనికి ఆమోదం తెలపడం కోసమే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సెషన్స్ నిర్వహిస్తారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం నెలకొంది. టీడీపీ, జనసేనలు పొత్తులో బరిలోకి దిగబోతున్నాయి. వైసీపీ, కాంగ్రెస్ పార్టీలు సింగిల్ గా పోటీ చేయబోతున్నాయి. ఇప్పటికే అన్ని పార్టీలు ప్రచార రంగంలోకి దూకాయి.

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన శ్రీ ఆర్యవైశ్య సంఘం సభ్యులు..



**బాపట్ల, కలంకౌంటర్ :** శ్రీ ఆర్యవైశ్య సంఘం బాపట్ల అధ్యక్షులు కొత్త మాసు సత్యనారాయణ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన శ్రీ ఆర్యవైశ్య సంఘం సభ్యులు.. కార్యదర్శి కోళ్ళపూడి సురేష్, ఉపాధ్యక్షులు బుర్లె అనిల్, సహాయ కార్యదర్శి యెండూరి రమేష్ కుమార్, మామిడి రమేష్, వక్కలగడ్డ పుల్లయ్య గుప్తా, పారేపల్లి వెంకట సురేష్, నాళం, వేణుగోపాల్, లక్ష్మీనారాయణ, నాగరాజు, మెడా సత్యనారాయణ, అప్పారావు, తాళ్లూరి అవినాష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సెబ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



**బాపట్ల, కలంకౌంటర్ :** స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (సెబ్) అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్. నాటుసారా, అక్రమమద్యం కట్టడికి అనుమానిత ప్రాంతాలలో నిరంతర దాడులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సెబ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలు నందు సెబ్ అధికారులతో నాటు సారా, అక్రమ మద్యం, అక్రమ ఇసుక, ఇతర అంశాల పై ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించినారు.

## విద్యార్డులను సురక్షితంగా వారి ఇంటికి చేర్చుటలో డ్రైవర్ల భాధ్యత ముఖ్యమైనది - ఎం వి ఐ షేక్ మహమ్మద్ రఫీ



**కందుకూరు,కలంకౌంటర్ :** విద్యార్థులను సురక్షితంగా వారి ఇంటికి చేర్చుటలో డ్రైవర్ల బాధ్యత ముఖ్యమైనది అని కందుకూరు ఎంవీఐ షేక్ మహమ్మద్ రఫీ అన్నారు. 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం విద్యాసంస్థల బస్సు డ్రైవర్ల కు,హెల్పర్స్ కు రహదారి భద్రత మీద అవగాహనా సదస్సును నక్షత్ర జూనియర్ కళాశాలనందు నిర్వహించారు. ఈ కార్యక్రమములో కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి షేక్ మహమ్మద్ రఫీ స్కూల్ బస్సు డ్రైవర్స్ ను ఉద్దేశించి రహదారి భద్రత పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,స్కూల్ బస్సులు సంబంధించిన సరిఅయిన ధ్రువపత్రాలతో పాటు స్కూల్ బస్సు నడుపు డ్రైవర్స్ డ్రైవింగ్ లైసెన్స్ అందుబాటు లో ఉంచుకోవాలని స్కూల్ బస్సు లలో అధిక సంఖ్యలో విద్యార్థులను తీసుకు వెళ్లరాదని తెలియచేసారు. అదేవిధంగా స్కూల్ బస్సులో అటెండెంట్ ఉండి తాను విద్యార్థులు బస్సు ఎక్కునపుడు, దిగినప్పుడు జాగ్రత్త గా చూసుకున్న తరువాతనే బస్సు ముందుకు వెళ్లేలా చూసుకో వాలని తెలియచేసారు. స్కూల్ బస్సు నడుపు డ్రైవర్లు వాహనము నడుపు సమయం లో ముఖ్యముగా మలుపులను గమనించి ముందుగానే వాహనమును నిదానముగా నడుపుతూ సిగ్నల్స్ తప్పనిసరిగా వేయవలెనని,తప్పనిసరిగా హార్న్ కొట్టవలెనని, అదేవిధంగా వాహనము నడుపు ప్రతి ఒక్క డ్రైవర్ వేగముగా నడుపకుండా సంయమనం పాటిస్తూ విద్యార్థులను వారి వారి గమ్యస్థానములకు చేర్చాలని, విద్యార్థుల చదువు పై విద్యాసంస్థలకు ఎంత భద్యత ఉంటుం దో అదేవిధంగా విద్యార్డులను సురక్షితంగా వారి ఇంటికి చేర్చుటలో డ్రైవర్ల భాధ్యతకుడా అదేవిధంగా ఉంటుంది అని తెలియచేసారు. ఈ కార్యక్రమములో కళాశాల యాజమాన్య డైరెక్టర్ పోకా శ్రీనివాసులు , కళాశాల ప్రిన్సిపాల్ ఒంగోలు జార్జ్ మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్పూర ఠాకూర్ కి కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వడం గర్వించదగ్గ విషయం - డాక్టర్ బి.వి.రమణ



**కందుకూరు,కలంకౌంటర్ :** కర్పూర ఠాకూర్ కి కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వడం గర్వించదగ్గ విషయంఅని డాక్టర్ బి.వి.రమణ అన్నారు. మంగళవారం కందుకూరులోని త్యాగ రాజు స్వామి గుడి దగ్గర త్యాగరాజు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ బీహార్ ముఖ్యమంత్రి కర్పూర ఠాకూర్ కి కేంద్ర ప్రభుత్వం భారత రత్న వార్డు ఇవ్వడం గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా కర్పూర ఠాకూర్ పటానికి కందుకూరు నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వచ్చిన వారందరూ ఠాకూర్ గొప్పతనం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి వల్లూరి కోటేశ్వరావు, డాక్టర్ బి వి రమణ కరేటి వెంకటేశ్వర్లు, రాంబాబు, శ్రీహరి ఎన్ ఎలమందరావు, సుబ్బారావు,శ్రీను, వేణు మొదలగు పాల్గొన్నారు తదుపరి నాదస్వర కచేరి చేయడం జరిగినది.

## మహాత్మా గాంధీ అందరికీ ఆదర్శప్రాయులు - ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి

**కందుకూరు,కలంకౌంటర్ :** మహాత్మా గాంధీ అందరికీ ఆదర్శప్రాయులు అని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. పట్టణ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా శాసనసభ్యులు మహిధర్ రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు గాంధీ మహాత్ముని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వారు నుండి మనకు స్వాతంత్రం తీసుకొని వచ్చి స్వేచ్ఛ వాయువులను అందజేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. మహాత్మా గాంధీ జీవితం త్యాగంతో కూడుకున్నదని ఎన్ని ఆటుపోటులను ఎదుర్కొని అహింస, సత్యాగ్రహాల ద్వారా మన దేశానికి స్వాతంత్రం తీసుకుని వచ్చారని అన్నారు. ఆయన నిరాడంబరతం మనందరికీ ఆదర్శమని అన్నారు. అటువంటి మహనీయులను గుర్తించుకొని గౌరవించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.



రైల్వే కోడూరు గ్రామంలో మహాత్మా గాంధీ 73వ వర్ధంతి సందర్భంగా " శ్రీ వాసవి సేవా ట్రస్ట్ " వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పరిం రామచంద్రయ్య ఆధ్వర్యంలో మహాత్మునికి గజమాల సమర్పించి అంజలి ఘటించి ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

–అన్నమయ్య జిల్లా,కలంకౌంటర్ :



## జాతిపిత కు వాసవి క్లబ్స్ నివాళి

–మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :




పెడన పురపాలక సంఘ పరిధిలో మంగళవారం స్థానిక మార్కెట్ యార్డు నందు వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పెడన నియోజకవర్గ వైసిపి అభ్యర్థి ఉప్పల రాము, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక,పెడన మున్సిపల్ చైర్పర్సన్ కటకం నాగకుమారి, వైస్ చైర్మన్ బయలపాటి జ్యోతి మరియు కౌన్సిలర్స్ పొదుపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

–పెడన (కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :

## సన్మానం



**తిరువూరు (ఎన్ టీ ఆర్ జిల్లా ),కలంకౌంటర్ :** తిరువూరు నగర పంచాయతీ మున్సిపల్ కమీషనర్ డి బాలకృష్ణ తిరువూరు నుంచి నెల్లూరు సిటీ కి బదిలీ అవుతున్న నేపధ్యంలో మున్సిపల్ కౌన్సిలర్లు,వైసీపీ నాయకులు కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్లు మోదుగు ప్రసాద్, మాదు దుర్గా రావు, ఇనపనూరి రవి,సుందరకుమార్, గుమ్మా పాపారావు,పాలం గోపాల రావు, వైసీపీ నాయకులు యరదేశి రామారావు, కంటే చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత కు నివాళి



**అనంతపురం,కలంకౌంటర్ :** అనంతపురం పాత ఊరు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం (ఆర్యవైశ్య సంఘం)వారు నిర్వహించిన మహాత్మా గాంధీ వర్ధంతి నివాళులు అర్పించినారు పూలమాలతో సత్కరించారు.

## మెగాస్టార్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ బాలసౌరి





**హైదరాబాద్,కలంకౌంటర్ :** తెలుగు చలనచిత్ర రంగంలో మకుటం లేని మహారాజు గా, తెలుగు ప్రజల హృదయాలలో "మెగాస్టార్" చిరంజీవి భారత దేశంలోని రెండో అత్యున్నత పురస్కారం " పద్మ విభూషణ్" అవార్డ్ కు ఎంపికైన సందర్భంగా కలిసి అభినందించిన మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, తనయుడు వల్లభనేని అనుదీప్.

# విధులు ఇక్కడ.. మకాం మరో చోట..

నూజివీడు డివిజనల్ పంచాయతీ అధికారి వారి పరిధిలో 6 మండలములు, 129 గ్రామ పంచాయతీలు, 117 గ్రామ సచివాలయములు కలవు. అందుకు సంభందించిన పరిపాలనా వ్యవహారములు డివిజినల్ పంచాయతీ అధికారి వారి కార్యాలయం లో ఒక డివిజినలు పంచాయతీ అధికారి, ఒక పరిపాలనాధికారి, ఒక సీనియర్ అసిస్టెంట్, 3 గురు జూనియర్ అసిస్టెంట్లు, 2 ఆఫీస్ సబార్డినేట్లు, ఒక టైపిస్టు, మరియు ఒక డివిజినల్ లెవల్ కోఆర్డినేటర్ పర్యవేక్షించ వలసి వుంటుంది. అయితే ప్రస్తుతం డివిజినల్ పంచాయతీ అధికారి వారి కార్యాలయం లో ఒక డివిజినల్ పంచాయతీ అధికారి, ఒక పరిపాలనాధికారి, ఒక సీనియర్ అసిస్టెంట్, ఒక జూనియర్ అసిస్టెంట్, ఒక ఆఫీసు సబార్డినేట్ మరియు ఒక డివిజినల్ లెవల్ కోఆర్డినేటర్ పనిచేయుచున్నారు.



**విజయవాడ బ్యూరో,కలంకౌంటర్ :** డివిజినల్ పంచాయతీ అధికారి ఏలూరు మకాముగా వుంటూ అడపా దడపా కార్యాలయమును సందర్శిస్తూ సిబ్బంది పై అజమాయిషీ లేక పోవడం తో అదే అదునుగా అటెండర్ తో సహా సిబ్బంది అందరు కూడా హెడ్ క్వార్టర్సు లో మకాము పెట్టకుండా వేరే గ్రామముల నుండి కార్యాలయమునకు సమయ భావం లేకుండా వచ్చి వెళుచున్నారని వినికిడి. డివిజినల్ పంచాయతీ అధికారి హెడ్ క్వార్టర్స్ లో మకాము లేక పోవడం వలన పై అధికారులకు మరియు కార్యాలయమునకు పనులు నిమిత్తం వచ్చు సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులకు సిబ్బంది ఎవరు కూడా అందు బాటులో ఉండుట లేదని ప్రతి పనికి అనేక పర్యాయములు తిరిగ వలసి వస్తోందని అంతే కాకుండా చేపల పాటల కనిష్ట ధరల నిర్ణయం కొరకు, కాంట్రాక్టు వర్కర్ల జీతముల ఉత్తర్వుల కొరకు పంపిన ప్రతిపాదనలపై నెలల తరబడి ఉత్తర్వులు జారీచేయ కుండా ఇబ్బందులు పెడుతున్నారని పలువురు సర్పంచ్ లు మరియు పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. నూజివీడు డివిజినల్ పంచాయతీ అధికారి అప్పుడప్పుడు స్పందన పిటిషన్ల పై గ్రామములకు రావడం తప్ప గ్రామ పంచాయతీలను సందర్శించినట్లు గాని తనిఖీ చేసిన దాఖలాలు గాని లేవు. అందు మూలముగా గ్రామపంచాయతీ కార్యదర్శులు లెక్క లేని తనముతో గ్రామము లలో ఎచ్చట చూసిన పారిశుద్యం సక్రమముగా లేక పోవడం, యస్ డబ్ల్యు పి సీ షెడ్లు సక్రమముగా నిర్వహించక పోవడం, చేపల పాటలు సరియైన సమయం లో నిర్వహించక పోవడం, పన్నులు మరియు పన్నేతరములు సరిగా వసులు చేయకపోవడం గమనించదగిన విషయం. ఈ పనులు చూచుటకు గానూ నెలకు రూ.35,000/- లు కారు అలవెన్సు గ్రామ పంచాయతీల నుండి తీసుకొంటున్నారు. గ్రామములు సందర్శించకుండా ఏలూరు నుండి నూజివీడు కారులో ప్రయాణిస్తున్నందుకు గానూ అసలే నిధులు లేమితో అతి తక్కువ ఆదాయం గల గ్రామ పంచాయతీల వారికి కారు అలవెన్సులు చెల్లించడం, కరంటు బిల్లులు చెల్లించటం ఎప్పుడైనా గ్రామములను సందర్శించినపుడు కారుకు ఆయిల్ వగైరాలు చెల్లించడం పెను భారంగా ఉందని వాపోవుచున్నారు. డబ్బు ఇవ్వ లేని గ్రామ పంచాయతీ కార్యదర్శులను మీ గ్రామ పంచాయతీ కి తనిఖీకి వస్తానని కారు డబ్బులు ఎందుకు ఇవ్వరో చూస్తానని బెదిరిస్తున్నట్లుగా సమాచారం. నూజివీడు సబ్ కలక్టర్ గారు, డివిజినల్ డవలప్ మెంట్ అధికారి వారు వగైరా అధికారులు డివిజన్ హెడ్ క్వార్టర్స్ లో మకాము వుంటూ కార్యకలాపములు చూస్తుండగా కేవలం డివిజినలు పంచాయతీ అధికారి మరియు సిబ్బంది హెడ్ క్వార్టర్స్ లో ఉండకపోవటం గమనార్హం. ఇకనైనా జిల్లా గ్రామ పంచాయతీ అధికారి గాని, కలక్టర్ వారు గాని తగు చర్యలు తీసుకోవాలని సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు కోరుచున్నారు.


## పల్నాడు ప్రాంతంలో ఆటవిక రాజ్యం నడుస్తోంది : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్



**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్రంలోని పల్నాడు ప్రాంతంలో ఆటవిక రాజ్యం నడుస్తోందని టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. మాచర్ల నియోజకవర్గంలో కొందరు పోలీసులు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రైవేటు సైన్యంలా వ్యవహరిస్తూ బలహీనవర్గాలపై మారణహోమం సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. వెల్దుర్తిలో టీడీపీ సానుభూతిపరులైన మత్స్యకారులను వైసీపీలో చేరాలని ఎస్ఐ శ్రీహరి ఒత్తిడి చేశారని, లేదంటే రూ. 2 లక్షల కప్పం కట్టాలని వేధించడంతో దుర్గారావు అనే వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతలకు తొత్తుగా మారి దుర్గారావుపై తప్పుడు కేసు బనాయించి, ఆత్మహత్యకు పురిగొల్పడం యావత్ పోలీసు శాఖకే మాయని మచ్చని దుయ్యబట్టారు. దేశంలో ఇలాంటి విపరీత పోకడలు మరెక్కడా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ సోదరుడి మరణానికి కారకుడైన ఎస్ఐ శ్రీహరి లాంటి పోలీసులు మరికొద్దిరోజుల్లో రాబోయే ప్రజాప్రభుత్వంలో కఠినచర్యలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.

## రామరాజ్య స్థాపనకు కృషి చేయడమే జాతిపితకు మనమిచ్చే నివాళి: చంద్రబాబు

- మంచికి మద్దతు పలుకుదాం అంటూ చంద్రబాబు పిలుపు
- రాష్ట్రంలో విధ్వంస పాలనకు ముగింపు పలుకుదాం



**గుంటూరు, కలంకౌంటర్ :** నేడు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి. ఈ సందర్భం గా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సోషల్ మీడియాలో స్పందించారు. మంచికి మద్దతు పలుకుతూ, రామరాజ్య స్థాపనకు మన వంతు కృషి చేయడమే జాతిపితకు మనమిచ్చే అసలైన, ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతిని అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్న సందర్భంగా దేశం కోసం మహోన్నత త్యాగాలు చేసిన దేశభక్తులను స్మరించుకుందామని పిలుపునిచ్చారు. బ్రిటీష్ వారిని పారదోలేందుకు నాడు జాతిపిత అనుసరించిన బాటలోనే నేడు పోరాటం చేసి రాష్ట్రంలో విధ్వంస పాలనకు ముగింపు పలకాలి అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## కుష్టు వ్యాధి పూర్తిగా నయమవుతుంది- డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రియం వధ


- స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమం



**కందుకూరు,కలంకౌంటర్ :** మండలంలోని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం మాచవరం గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు స్పర్శ అవగాహన కార్యక్రమం కందుకూరు ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యం. ప్రియం వద ప్రారంభించినారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం నుండి ఫిబ్రవరి 13 తేది వరకు పక్షోత్సవాలు ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. కుష్టు వ్యాధిని సులభంగా గుర్తించవచ్చు ,చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని అన్నారు. ముఖ్యంగా ప్రారంభ దశలోనే కనుగొని చికిత్స ప్రారంభించాలని సకాలంలో కుష్టి వ్యాధికి చికిత్స పొందకపోతే అది అంగ వైకల్యానికి దారితీస్తుందని,అదేవిధంగా కుష్టి వ్యాధి సోకిన వారి పట్ల ఎలాంటి వివక్ష ప్రదర్శించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమిష్టిగాను అందరూ కృషిచేసి పూజ్య బాపూజీ ఆశించినట్లు సమాజంలో చిన్న చూపును తొలగించి వారిని ప్రధాన జనజీవన స్రవంతిలోకి తీసుకురావడానికి అన్ని విధాల కృషి చేయాలని తెలిపారు.కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ సందేశం,గ్రామ సర్పంచి సందేశము గ్రామ ప్రజలకు ప్రతిజ్ఞ ద్వారా తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మాచవరం ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ ఎస్. డి. జువేరియా భాను ,డాక్టర్ సిహెచ్ రాకేష్ డి. పి. యం. ఓ కే. వెంకటేశ్వరరావు ఎం పి హెచ్ ఈ ఓ షేక్ ఆరిఫుల్లా హెల్త్ సూపర్వైజర్లు యం. శ్రీనివాసరావు ఎస్. వి. సుశీల ఏ. ఎన్. యం మంజుల ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ ల నిరాహార దీక్ష



**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా చౌక్ లో రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల 16 డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచుల ఆధ్వర్యంలో చేపట్టిన ఒక్కరోజు నిరాహారదీక్షకు మద్దతు తెలియజేసిన మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, వారితోపాటు చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాల్ రావు , నగర అధ్యక్షులు ఇలియాస్ షా షా,కృష్ణాజిల్లా సర్పంచులు సభ్యులు పాల్గొన్నారు.

## దేవకిని ఘనంగా సన్మానించిన జిల్లా ఆర్యవైశ్య సంఘం





**తిరుమల,కలంకౌంటర్ :** తిరుమల వాసవి భవన్ నందు వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావూరి కాశీరంగ జనార్ధన్, ప్రధాన కార్యదర్శి జలదంకి వెంకటకృష్ణారావు, కోశాధికారి కొత్తూరు శ్రీ రంగనాయకులు ఆధ్వర్యంలోరాష్ట్ర ఆర్యవైశ్య నాయకులను, జిల్లాలోని 56 మండల అధ్యక్షులు దేవకినిఘనంగా సన్మానించారు. అంతకుముందు టీటీడీ పాలకమండలి సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ ఆధ్వర్యంలోరాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు, 56 మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీవారి దర్శనం చేసుకున్నారు.దేవకి చేతులు మీదుగా వాసవిభవన్ లో జిల్లా ఆర్యవైశ్య సంఘం వారు మండల అధ్యక్షులను, రాష్ట్ర నాయకులను ఘనంగా సన్మానించి శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావూరి కాశీరంగ జనార్ధన్ ఆధ్వర్యంలో ఏ కార్యక్రమం తలపెట్టినా ఎంతో వైభవంగా చేపడుతున్నారని అన్నారు. వైశ్య భవనాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారనిఅన్నారు.తిరుమలలో పిఎస్టిలకు, మాజీ పిఎస్టిలకు, రాష్ట్ర నాయకులకు స్వామివారి దర్శనంతో పాటు ఘనంగా సన్మానించడం మంచి కార్యక్రమమని అన్నారు. అనంతరం దేవకి తో కలిసి అందరూ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, రాష్ట్ర వాసవి సేవాదళ్ అధ్యక్షులు పెనుగొండ శ్రీను, పల్నాడు జిల్లా అధ్యక్షులు సుబ్బు, ఉపాధ్యక్షులు చలువాది బద్రి నారాయణ, ఆర్యవైశ్య నాయకులు వక్కలగడ్డ మల్లికార్జునరావు, మురారిశెట్టి శ్రీకాంత్, కొణిజేటి సురేష్,ప్రకాశం జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు చీదెండ్ల వేణుగోపాలరావు, సుబ్బరత్నం,కూరపాటి సత్యనారాయణ,ఎం నాగేశ్వరరావు,ఆలూరి సుబ్బారావు, వంకా శ్రీను, 56 మండలాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

## టి.వి.యస్ సుందరం కంపనీ లో ఉద్యోగాలను పొందిన ప్రకాశం విద్యార్థులు



**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో నిన్న టీవీఎస్ సుందరం ఫాస్ట్నర్స్ లిమిటెడ్ కంపెనీ మెకానికల్ ఫైనల్ ఇయర్ మెకానికల్ విద్యార్థులకు ఆన్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించింది. 20 మంది విద్యార్థులు ఉద్యోగ అర్హతను సాధించి ఆఫర్ లెటర్స్ ను అందుకున్నారని కళాశాల టెక్నికల్ డైరెక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ ప్రకటించారు. ప్రత్యేకంగా మెకానికల్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించే ఉద్దేశంతో డ్రైవ్ ను నిర్వహించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు సుందరం కంపేనీ 2.5 లక్షల ప్యాకేజీతో ఫిబ్రవరి మాసం నుండి ఇంటర్న్‌షిప్ మరియు ఉద్యోగ అవకాశాన్ని చెన్నై లొకేషన్ లో కల్పించిందని మెకానికల్ డిపార్ట్మెంట్ హెచ్.ఓ.డి డాక్టర్ పున్నారావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ వరపర్ల హరిబాబు,అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com